nasthe Telangana

D1- 02/05/19

# అందాల 'తరుణి'

• మెట్రో ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన • రోజురోజుకూ పెరుగుతున్న సందర్శకులు

**పల్లెల్లో జరిగే తిరునాళ్లు పట్టణంలో కొలువు దీరాయి.. సందర్శకులకు సంబురాలు తెచ్చాయి. నగరవాసులను గ్రామీణ అందాలు ఆకట్టుకుంటున్నాయి. నేటి తరానికి తెలియని ఎన్నో దృశ్యాలను కండ్లకు కట్టినట్లు సాక్షాత్కరిస్తున్నాయి. గతం మరిచిపోతున్న పట్టణానికి పల్లె స్మృతులు గుర్తుకు తెస్తున్నాయి. కనుమరుగవుతున్న పల్లె అందాలను హైదరాబాద్ మెట్రోరైలు ఒకే వేదికపైకి తెచ్చి వినోదం పంచుతున్నది.**

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :

పల్లెల్లో జరిగే వారాంతపు సంతల తరహాలో ఎగ్జిబిషన్‌ను మధురానగర్(తరుణి) స్టేషన్ ఆవరణలో హైదరాబాద్ మెట్రోరైల్ ఏర్పాటు చేసింది. పూర్తిస్థాయి మహిళా ఉద్యోగులతో నిర్వహిస్తున్న ఈ స్టేషన్‌లో మహిళలతో ఉత్పత్తి చేయబడిన, నిర్వహిస్తున్న వ్యాపారాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేశారు.

## మండు వేసవిలో వినోదం

నగర జీవనంలో ఈ ప్రదర్శన కొంత స్వాంతన కలిగిస్తున్నది. మండు వేసవిలో చల్లని సాయంత్రాలు ఇక్కడ గడిపేందుకు చాలా మంది కుటుంబ సభ్యులతో సహా వచ్చి ఎంజాయ్ చేస్తున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు అందుబాటులో ఉండటంతో సందర్శకులు భారీగా తరలివస్తున్నారు. ఒక్కో రోజు 5 వేల మందికి మించి సందర్శకులు వస్తున్నారు.

## ఆకర్షిస్తున్న మెట్రోపల్లె

మెట్రోపల్లె పేరుతో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన సెట్టింగ్ ఆకట్టుకుంటున్నది. అచ్చం పల్లె వాతావరణాన్ని కండ్లకు కట్టినట్లు ఆవిష్కరించారు. ఎగ్జిబిషన్ ముఖ ద్వారానికి ఎదురుగా పల్లె వాతావారణం తరుణి ఎగ్జిబిషన్‌కే హైలెట్‌గా నిలుస్తున్నది.



స్టాల్‌ను పరిశీలిస్తున్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

## అందుబాటులో అన్ని వస్తువులు..

పట్టణాల్లో కూడా వారాంతపు సంతలు ఉన్నప్పటికీ తరుణి స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పల్లె సంతను పోలి ఉంది. రకరకాల వస్తువులు, చిరుధాన్యాలు, అందుబాటులో ఉన్నాయి.

## కళారూపాలు..

ఇక్కడ కళారూపాలు సందర్శకులను అలరిస్తున్నాయి. తెలంగాణ జానపదాలు, ఒగ్గుకథ, కోలాటం, భరత నాట్యం, కూచిపూడి నాట్యాలు, కర్ణాటక కచేరి, చిందు యక్షగానం వంటి కళారూపాలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. గత నెల 20న ప్రారంభమైన తరుణి ఫెయిర్‌కు సందర్శకులు భారీ సంఖ్యలో వస్తున్నారు



ఎగ్జిబిషన్‌లో సందర్శకులు..



స్టాల్‌లో ఆకట్టుకుంటున్న వస్తువులు



ఎగ్జిబిషన్‌కు భారీ సంఖ్యలో తరలివచ్చిన సందర్శకులు




ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన 'మెట్రో పల్లె'